జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 27 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 5



పాఠశాలను సందర్శించిన...
## జిల్లా పరిషత్ సీఈవో దీక్షా రైనా..



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి:** ఖమ్మం జిల్లా పరిషత్ సీఈవో దీక్షా రైనా నేలకొండపల్లి మండలంలో గురువారం పర్యటించారు. మండలం లోని చెరువుమాధారం, రాజేశ్వరపురం ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డుల ను పరిశీలించారు. తొలుత ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశమైయ్యారు. ఈసీఆర్ కార్యాక్రమాల పై సమీక్షించారు. అనంతరం చెరువుమాధారం

మిగతా 2 లో...



## 95 లక్షల తో సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**కల్లూరు, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలం, పెద్ద కోరుకోండి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 95 లక్షల రూపాయలతో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గురువారం ఘనంగా శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ 95 లక్షల నిధులతో



చేపట్టే సిసి రోడ్ పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పు డూ అందు బాటులో ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దకోరుకోండి గ్రామ సర్పంచ్ దేవవరపు నాగమణి , ఏఎంసి ఛైర్మన్ నీరజా ప్రభాకర్ చౌదరి,కల్లూరు మున్సిపాలిటీ ఛైర్మన్ మోహన్ నాయక్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్ర రావు, డి.సత్యనారాయణ, మచ్చ వెంకటేశ్వరరావు, ఎం. బాలశౌరి, డి. అభిలాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ విభాగాల అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన రియల్ హీరోలు

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన రియల్ హీరోలు అవుతారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.స్థానిక టిఎన్జిఓ ఫంక్షన్ హాల్ లో గురువారం అంతర్జాతీయ సంస్థ వై లవ్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, రక్తదాన శిబిరాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను రక్షించే మహత్తర సేవలో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. రక్త దానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన రియల్ హీరోలు అని కొనియాడారు.వేసవి కాలంలో సాధారణంగా రక్తదానం చేసే వారి సంఖ్య తగ్గుతుందని, అలాంటి సమయంలో కూడా సేవా సంస్థ ముందుకు వచ్చి

మిగతా 2 లో...

## ఆత్మీయ భేటీలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను ఘనంగా సత్కరించిన కాటేపల్లి



**కల్లూరు, ఫిబ్రవరి 26: ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ నాయకులు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధి కాటేపల్లి కిరణ్ కుమార్ స్వగృహంలో గురువారం ఆత్మీయ భేటీలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ పాల్గొన్నారు. వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ కల్లూరులో జరిగిన ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధి కాటేపల్లి కిరణ్ కుమార్ నివాసానికి వెళ్లి ఆత్మీయంగా కలుసుకున్నారు. గత లోక్ సభ ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమాన శిష్యుడిగా, ఏన్కూరు మండల ఇన్ చార్జిగా పనిచేసిన కాటేపల్లి కిరణ్ కుమార్ సేవలను ఎమ్మెల్యే గుర్తుచేసుకున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసి చేసిన కృషిని స్మరించుకుంటూ కల్లూరు కు వచ్చిన సందర్భంగా ప్రత్యేకంగా ఇంటికి వెళ్లి

మిగతా 2 లో...

## ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని బుద్దారం గ్రామంలో పర్వతు కనకయ్య ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కల సాకారం చేస్తోందని వారు పేర్కొంటు, లబ్ధిదారు డికి కోత్త పట్టు పట్టు వస్త్రాలు అందజేసి,శుభాకాంక్షలు తెలియజేశారు... అనంతరం లబ్ధిదారుడి ఇంట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యంతో భోజనం చేశారు..ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,ఆరెకట్ల గురవయ్య, సర్పంచ్,ఉప సర్పంచ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా చిన్న నాయక్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, షేక్ లాలు తదితరులు పాల్గొన్నారు..

## రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన రియల్ హీరోలు

(మొదటి పేజీ తరువాయి...)

శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.దేశంలో జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చే వారు తక్కువ మంది మాత్రమేనని తెలిపారు.సంవత్సరానికి కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గే అవకాశం ఉందని, ఆరోగ్యపరంగా కూడా రక్తదానం లాభదాయకమని వివరించారు.ఒక యూనిట్ రక్తాన్ని ప్లాస్మా, ప్లేట్లెట్స్, రక్తంగా విభజించి ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో 200 మంది పాల్గొనగా 122 మంది రక్తదానం చేశారు. పెద్ద సంఖ్యలో స్వచ్ఛంద సేవకులు పాల్గొని మానవతా సేవకు తమ వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు నాయక్, హెచ్ఓడి సందీప్,సంబంధిత అధికారులు,సేవా సంస్థ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ను సందర్శించిన జిల్లా పరిషత్ సీఈవో దీక్షా రైనా..




(మొదటి పేజీ తరువాయి...)

పాఠశాలలో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు... వారి ప్రగతి ని తెలుసుకునేందుకు టీచర్ గా మారారు. బోర్డు పై అక్షరాలను వ్రాసి... విద్యార్థులతో చదివించారు. పదాలు, వాక్యాలను చదివించారు. వారి తో పాటే నేల పై కూర్చొని విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థుల సమాధానాలకు మెచ్చుకుని వారికి చాక్లెట్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...ఈసీఆర్ కార్యాక్రమాల అమలు పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల హజరు శాతం ను పెంచాలని సూచించారు. ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కలిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులను కలిసిన ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి ఫిబ్రవరి26(ప్రజా జ్యోతి)** మినిమం వేజెస్ చైర్మన్,సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సూచన మేరకు కిష్టారం ఓసి ఫిట్ సెక్రెటరీ బాలాజీ అధ్యక్షతన సత్తుపల్లి ఏరియా ఐఎన్ టి యుసి వైస్ ప్రెసిడెంట్ బి కోటేశ్వరరావు కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మేనేజర్ ని కలిసి కిష్టారం ఓపెన్ కాస్ట్ మైన్లో ఉన్న స్థానిక సమస్యలపై చర్చించినారు. ముఖ్యంగా మ్యాన్ పవర్ సమస్య మరియు కార్మిక సంక్షేమం పై దృష్టి సారించాలని కోరడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి సంక్షేమ కార్యక్రమాలకు ఆటంకం లేకుండా చూసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ సెక్రటరీ రామారావు, గుడివాడ సీతారం, కొండేటి షాట్రాక్ బాబు, ఎండి నజీర్, హమీద్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసి ఒక్క కేసును కూడా ట్రీట్మెంట్ ఇవ్వకుండా మిస్ చేయవద్దు

- అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ. డా. బి. చందు నాయక్
- మంత్లీ లెప్రసి రివ్యూ మీటింగ్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** గురువారం ఉదయం ప్రేరణ సమావేశ మందిరంలో జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లెప్రసీ విభాగంలో నోడల్ ఆఫీసర్లుగా పనిచేస్తున్న సిబ్బంది,డి.పి.ఎం.ఓ.లు, ఏ.పి.ఎం.ఓ.లకు లెప్రసి పారా మెడికల్ ఆఫీసర్ బి. భోజ ఆధ్వర్యంలో నిర్వహించిన మంత్లీ రివ్యూ మీటింగ్ కు అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ.లెప్రసి అండ్ ఎయిడ్స్ డా. బి. చందు నాయక్ పాల్గొని మాట్లాడారు.జనవరి 30 నుండి ఫిబ్రవరీ 13 వరకు నిర్వహించిన స్పర్శ్ లెప్రసీ అవగాహన క్యాంపేయిన్ లో అనుమానిత లెప్రసి కేసులను సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ సమక్షంలో కేసును పాజిటివ్ గా ధ్రువీకరించి ట్రీట్మెంట్ మొదలు పెట్టాలని,లెప్రసిలో ముందస్తుగా గుర్తించడం ద్వారా పేషంట్ కు ఎలాంటి నష్టం ఉండదని, వెంటనే ట్రీట్మెంట్ ఇవ్వడం వల్ల పూర్తిగా నయం అయ్యే అవకాశం వందశాతం ఉంటుందని, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్లు ప్రతి నెల ఆశ డే మీటింగులకు హాజరై లేప్రసి వ్యాధి పట్ల అవగహన కల్పించాలని, రెగ్యులర్ గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి లెప్రసి వ్యాధి పట్ల హెల్త్ ఎడుకేషన్ చేయాలని, ఒక కేసును గుర్తించాక 6 నెలల ట్రీట్మెంట్ ఇచ్చిన తర్వాత పూర్తిగా తగ్గిన విషయం పరీక్షించి పి.బి. కేస్ అయితే 2 సంవత్సరాల విరామం, ఎం.బి. కేసు అయితే 5 సంవత్సరాల విరామం లోపు మళ్లీ పరీక్షంచాలని, కొత్త కేసు నమోదైనప్పుడు ఆ కేసు ఇంటి చుట్టుపక్కల కనీసం 300 గృహముల వరకు కొత్త కేసుల కోసం ఫోకల్ సర్వే చేయాలనీ,లెప్రసి అక్టివిటీస్ ప్రతిరోజూ నిర్వహించాలని, గ్రామాల్లో ప్రతిరోజూ లెప్రసీ అవగాహన కల్పించాలని అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ. డా. బి. చందు నాయక్ తెలిపారు.కార్యక్రమంలో డి.పి.ఎం.ఓ. అప్జల్ మియా, జి.భద్రు, ఫిజియోతెరపిస్ట్, కే. వెంకట్, దూప్ సింగ్, లెప్రసీ నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## బాల్య స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

- ఎల్ హెచ్ పి ఎస్ బోడా మంగ్యాజి నాయక్



**కామేపల్లి, ప్రజాజ్యోతి** రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి కార్యదర్శి బోడ మంగ్యాజీనాయక్ తన చిన్ననాటి బాల్య స్నేహితుడు గార్ల మండలం లోని కొత్త గ్రామానికి చెందిన ధారావత్ బద్రు 20 సంవత్సరాల క్రితం ప్రజల సమస్యలపై కొత్తగూడెం వెళుతూ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయినారు తర్వాత మతి స్థిమితం కోల్పోవడం జరిగింది కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది మృతుడి కుటుంబానికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు వారు ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నారు బద్రు బాల్య స్నేహితులందరూ కలిసి గురువారం దశదినకర్మకు వెళ్లి తమ వంతు సహాయంగా స్నేహితులందరూ 14 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేయడం జరిగింది తమకు ఎటువంటి ఇబ్బంది కలిగిన మేమున్నమంటూ వారికి ధైర్యం చెప్పారు సామ్య నర్సింహం నాయక్ శ్రీనివాస్ మంగేష్‌నాయక్ లస్కర్ భవ్ సింగ్ మరియు స్నేహితులందరూ పాల్గొన్నారు.

## అవకాశం ఇచ్చారు అభివృద్ధి చేసి చూపిస్తా...

- 14 వార్డ్ కౌన్సిలర్ వెంకటరావు





**మధిర ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డులో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తూ డ్రైనేజీ పనులను వేగవంతంగా చేపట్టి 14వ వార్డు ప్రజలు నా మీద నమ్మకంతో నాకు అవకాశం ఇచ్చారు అభివృద్ధి చేసి చూపిస్తా అని కౌన్సిలర్ శ్రీపాలశెట్టి వెంకటరావు. పేర్కొన్నారు 14 వార్డులో నీటి నిల్వ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలుతీసుకుంటున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం కోసం కట్టుబడి పనిచేస్తున్న ఆయనపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. 14వ వార్డును అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి కొనసాగుతోంది.

## మనసున్న మారాజులు

- నరసింహ పురం సర్పంచ్ శీలం రామకోటరెడ్డి
- శీలం వెంకటరామిరెడ్డి





**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** ప్రస్తుత రోజుల్లో తనకోసం తన కుటుంబ సభ్యుల కోసం ఆస్తులు సంపాదించుకునే చాలామంది చూశాం కానీ ఈ ఇద్దరు అన్నదమ్ములు అందరికీ భిన్నంగా ఆలోచించారు వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని నరసింహపురం గ్రామా సర్పంచ్ శీలం రామకోటరెడ్డి శీలం వెంకటరామిరెడ్డి సుమారు రెండు లక్షల విలువగల స్థలాన్ని అంగనవాడి సొంత భవనానికి మరియు వివో భవనానికి దాతృత్వం చేశారు గురువారం స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ని అంగన్వాడీ టీచర్ ఎస్.కె రోజ్ నారా మరియు అంగన్వాడి సూపర్వైజర్ తెల్ల మేకల సరిత కు అందజేశారు . అంగన్వాడి మరియు వివో భవనానికి స్థలాన్ని దాతృత్వం చేసిన అన్నదమ్ములు ఇద్దరిని గ్రామస్తులు అభినందనలతో ముంచెత్తారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గమాస జాగయ్య టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాలేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆత్మీయ భేటీలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

(మొదటి పేజీ తరువాయి...)

కలుసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా కాటేపల్లి కిరణ్ కుమార్ సహా అనుచరులతో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఏ సందర్భంలోనైనా తప్పకుండా కిరణ్ కు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ భేటీ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి నాయకులు ఐక్యత ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ ఏఎంసి చైర్మన్ గుగులోతు లచ్చిరాం, మండల అధ్యక్షులు స్వర్ణ నరేంద్ర, ప్రముఖ కాంట్రాక్టర్ అనివిరెడ్డి గుగులోత్ ప్రసాద్, మాజీ వార్డు సభ్యులు అప్రోజ్, చందు నాయక్, మోటమర్రి ప్రభాకర్, మోటమర్రి శ్రీను సమీర్ లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, కాటేపల్లి రజనీకాంత్, పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలి: ఎస్సై బి గోపి



**కారేపల్లి, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి:** రోడ్డు భద్రత, నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని కారేపల్లి ఎస్సై బి.గోపి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న రెండోవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో కారేపల్లిలో ఆటో డ్రైవర్లకు,వాహనదారులకు గురువారం కారేపల్లి ఎస్ఐ బైరి గోపి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అతివేగం,మద్యం మత్తు,ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రో డ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. రోడ్డు భద్ర త, ప్రమాదాల నివారణపై పోలీస్ శాఖ జిల్లాలో దృష్టి సారించిందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన అన్నారు.

## పి.వి.ఎన్ కాలనీ అభివృద్ధికి చేయూతనివ్వండి... ఐ.ఎన్.టి.యు.సి

- డాక్టర్ మట్టా ను కలిసిన ఐ.ఎన్.టి.యు.సి సభ్యులు



**సత్తుపల్లి ఫిబ్రవరి26(ప్రజా జ్యోతి):** స్థానిక సింగరేణి క్వార్టర్స్ రోడ్,పివిఎన్ కాలనీ అభివృద్ధికి చేయూతనివ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ను మర్యాదపూర్వకంగా ఐ ఎన్ టి యూ సి యూనియన్ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి కోటేశ్వరావు ఆయన స్వగృహంలో కలిశారు. కాలనీ కి వెళ్లే దారిలోనే స్మశాన వాటిక వద్ద ప్రహరీ గోడ నిర్మించాలని, విరాట్ కాలనీ నుంచి కొమ్మపల్లి కి వచ్చే దారిలో ఉన్న వంతెన పై సేఫ్టీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని, సింగరేణి కాలనీలో స్విమ్మింగ్ పూల్, కమ్యూనిటీ హాల్,సెక్యూరిటీ పరమైన పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలనీ,సత్తుపల్లి కి సింగరేణి ఏరియా హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచాలని, తదితర అంశాలపై విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులు, డైరెక్టర్లతో మాట్లాడి త్వరలో సమస్యల పరిష్కారం చూపుతానని అన్నారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ సెక్రటరీ రామారావు, డి ఎల్ ఆర్ ఇంచార్జి మురళి కృష్ణ, శ్రీధర్, పొట్టి కిరణ్, శ్రీధర్, షాట్రక్ బాబు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన మైనార్టీ స్కూల్ విద్యార్థులు



**కారేపల్లి,ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలో గల వైరా నియోజకవర్గస్థాయి తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థునులు జాతీయస్థాయిలో తమ ప్రతిభను కనపరిచారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కే.సుజాత,ఎం. అక్షిత,బీ.కరుణలు ఈనెల 22, 23వ తేదీలలో తమిళనాడులోని చెన్నె జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జాతీయస్థాయిలో నిర్వహించిన అశ్విత కేలో ఇండియా రబ్బి లీగ్ పోటీలలో కాంస్య పతకాన్ని సాధించారు. అదేవిధంగా వీరు ప్రాతినిత్యం వహించిన జట్టుకు రూ.48 వేల ప్రోత్సాహక బహుమతిని కూడా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి గురువారం కారేపల్లికి చేరుకున్న ముగ్గురికి స్థానిక బస్టాండ్ సెంటర్లో మండల విద్యాశాఖ అధికారి జయరాజు, పాఠశాల ప్రిన్సిపల్ దారా సావిత్రి లతోపాటు పాఠశాల సిబ్బంది,తోటి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆ విద్యార్థులతో పాటు పీడీ జారే అనుష,పిఈటి నాగేంద్రమ్మలను సన్మానం చేసి పాఠశాల సాంప్రదాయ పద్ధతితో కూడిన ర్యాలీగా పాఠశాల వరకు తీసుకువెళ్లారు.

## ప్రజలనాయకుడిని...ప్రజల సేవకుడిని.. జగన్నాథం శ్రీను

- పైపులైన్ రిపేర్ చేసిన 9వ వార్డు కౌన్సిలర్ శ్రీను



**సత్తుపల్లి ఫిబ్రవరి26(ప్రజా జ్యోతి):** నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ బాస్ఇజం చేయటానికే ఇష్టపడతారు, కానీ పని చేయడానికి ఇష్టపడరు, అలాంటి తరుణంలో ఇటీవల మున్సిపాలిటీ ఎలక్షన్లో 9వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసిన జగన్నాథం శ్రీను తమ ప్రత్యర్థి అభ్యర్థిపై 274 ఓట్లు మెజారిటీతో గెలిచి, ఓటు వేసిన ప్రజలకు ప్రజా నాయకుడిగా,ప్రజాసేవ లో ఒకడిని అని నిరూపించుకున్న ఘటన గురువారం చోటు చేసుకుంది. 8,9 వార్డులలో వార్డు ప్రజలకు సక్రమంగా నీరు అందకపోవటంతో, మోటర్ పైప్ లైన్ లేట్ అవుతుంది,ప్రజలు ఇబ్బంది పడతారు అని గమనించిన వార్డు కౌన్సిలర్ తానే స్వయంగా పైపు లోపలికి దిగి జాయింట్స్ సక్రమంగా వేసి,మంచినీరు ఇబంది లేకుండా అందేందుకు సహాయపడటమే కాకుండా, సేవకుడిగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నీటి సరఫరా లేట్ అవుతుందని ఉద్దేశంతోటి, డైరెక్ట్ మోటార్ కనెక్షన్ కావటంతో ఎటువంటి లీకులు ఉండకూడదనే ఉద్దేశంతోటి తానే స్వయంగా పనిచేశానని, పదవి ఉందని గర్వపడకుండా, నన్ను నమ్ముకున్న ప్రజల కోసం ఏమి చేయటానికి అయినా సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ విధంగా ప్రజాప్రతినిధి పనిచేయటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి





**నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు సూచించారు. మండలం లోని కట్టుకాచారం ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్, గ్యాస్ స్టవ్ ను దాతలు అందించారు. ఈ మేరకు గురువారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వ పాఠశాల బలోపేతం లో స్థానికులు భాగస్వామ్యం కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రవేట్ కు దీటుగా ప్రభుత్వం పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం ముందుకు వచ్చిన దాతలు పంచాయతీ ఉప సర్పంచ్ నెల్లూరి మోహాన్రావు. ఏటుకూరి చిన్న పుల్లయ్య లను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు..ఈ కార్యక్రమంలో 'ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సర్పంచ్ సైదులు, ఉప సర్పంచ్ మోహాన్రావు, మాజీ సర్పంచ్ కోటి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామదాసు, ఇటిక్యాల "సురేష్కుమార్, నారాయణ, అంగన్వాడీ టీచర్ కుమారి, ఆయా భవాని, కార్యదర్శి కిశోర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సాయి చంద్ర చిత్రపటం వద్ద ఘన నివాళులర్పించిన ప్రముఖులు



**కారేపల్లి, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన దేవాదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న గణిత నారాయణ కుమారుడు సాయి చంద్ర (24) బ్రెయిన్ స్ట్రోక్తో తో ఇటీవల మరణించినాడు. గురువారం ఆయన దశదిన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొని సాయి చంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘ నాయకులు ఆకుల గాంధీ, శెట్టి రంగారావు, బాపట్ల మురళి, తెల్ల పోలు వర శంకర్ ప్రసాద్, పోచూరి నరసింహారావు, శ్రీలంక వెంకటేశ్వర్లు,పగడాల మంజుల, ప్రముఖులు శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, సింగరేణి ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, హనుమకొండ రమేష్, కడియాల సుధాకర్, వాకాటి సురేష్, పగడాల మోహన్ కృష్ణ, నూకల నగేష్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు.

# ఖమ్మంలో గుడ్ ఇయర్ టైర్ల ఆటో కేర్ షో రూం ప్రారంభం

- డాక్టర్ తుమ్మల యుగంధర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రో ప్రైటర్ రావులపాటి నిఖిల్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** మమత మెడికల్ కాలేజ్ రోడ్ లో సీత మోటార్స్ కు ఎదురుగా గుడ్ ఇయర్ ఆటోకేర్ ఫోర్ వీల్స్ టైర్ షో రూం ను,ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ మొదటగా రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసారు, అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడుతూ, మొదట గా ప్రోప్రైటర్ రావులపాటి నిఖిల్ కు శుభాకాంక్షలు తెలుపుతూ,ఆటో మొబైల్ రంగం లో నెంబర్ వన్ కంపెనీ అయిన గుడ్ఇయర్ ఆటోకేర్ షో రూమ్ ఇప్పుడు మన ఖమ్మం కి రావడం చాలా సంతోషంగా ఉంది. వెహికల్స్ కి మంచి మైలేజ్, ఫ్యూయల్ ఎఫిషియన్సీ,కంఫర్ట్ లెవెల్ ఉన్న టైర్స్ ఇప్పుడు గుడ్ఇయర్ ఆటో కేర్ వీల్స్ లో అందుబాటులో ఉన్నాయి, కావున మన ఖమ్మం ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరు అని,ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గుడ్ఇయర్ ఆటోకేర్ కంపెనీ ప్రతినిధులు,డెన్నిస్ డానియల్,పీయూష్ కె పడ్గిల్,వి.నాగరాజు,బి.నరేందర్ రాజు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య కార్పొరేటర్ చావా నారాయణ,ఏ.ఎం.సి చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు,సిటీ కాంగ్రెస్ ఓబిసి చైర్మన్ బాణాల లక్ష్మణ్ రావులపాటి శ్రీనివాసరావు, సీత మోటార్స్ కిషోర్, కృషి ఆటో వర్క్స్ హలీం, కారు ఏసీ వర్క్స్ మహేష్, ఏలూరు రవికుమార్,దొడ్డ ప్రవీణ్, సిరిపురపు సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కారేపల్లి,ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని దుబ్బతండా గ్రామానికి చెందిన భూక్య శ్రీనివాసరావు ఇటీవల గుండెపోటుతో అకాల మృతి చెందాడు.కూలి పని చేసుకుని జీవించే శ్రీనివాసరావుకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.దుబ్బతండా గ్రామంలో గురువారం శ్రీనివాసరావు దశదిన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీనివాసరావు తో పాటు కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలిసి విద్యను అభ్యసించిన మిత్రులు బానోత్ బాబూ రూ. 5000,బానోత్ కుమార్ రూ. 1500లతో పాటు మిగతా మిత్రులు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.అంతకుముందు శ్రీనివాసరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మిత్రులు శివాజీ,భావుసింగ్ వీరన్న,కుమార్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష ప్రశాంతం

- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు
- ఇంటర్ రెండవ సంవత్సరం ద్వితీయ భాష పేపర్-1 పరీక్షకు 16 వేల 525 మంది విద్యార్థులు హాజరు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష ద్వితీయ భాష పేపర్ –1 గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 16 వేల 829 మంది హాజరు కావాల్సి ఉండగా,16 వేల 525 మంది హాజరు అయ్యారని, 304 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడి యేట్ జిల్లా అధికారి రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

## పండితాపురంలో శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి జాతర

- అంగరంగ వైభవంగా ప్రారంభమైన జాతర ఉత్సవాలు

**కామేపల్లి ప్రజా జ్యోతి :** కామేపల్లి మండలంలోని పండితాపురం గ్రామ శివారులో కొలువై ఉన్న శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం జాతర కళ్యాణ మహోత్సవంఅంగారంగా వైభవంగా ప్రారంభమయ్యాయి నాలుగు రోజులపాటు జరిగే ఈ ఉత్సవంలో భాగంగా మొదటి రోజు స్వామివారిని పెళ్లి కుమారుని చేసి మేల తాళాలతో సాంప్రదాయ బద్దంగా ఎడ్లబండి పై ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు ఆలయ పూజారి శ్రీ రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో విగ్నేశ్వర పూజతో పాటు విశేష పూజలు అభిషేకాలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు నేడు స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు ఉత్సవాల నేపథ్యంలో భాగంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సింగరేణి సిఐ సాగర్ మరియు కామేపల్లి ఎస్సై శ్రీకాంత్ చెప్పారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దరావత్ అనురాధ శంకర్ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు మద్దినేని రమేష్ బాబు కొమ్మినేని శ్రీనివాసరావు తోటకూర భద్రయ్య మూడు కృష్ణప్రసాద్ దండగల దేవేంద్ర అంబడపూడి శ్రీనివాస్ ఉప్పు గండ్ల వీరభద్రరావు దొడ్ల వేణు బత్తుల ఉపేందరు బానోత్ రాములు జన్నారపు లింగయ్య పసుమర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి భూదాన్ భూముల ఆక్రమణ సమస్య

- అర్హులైన పేదలకు న్యాయం
- భూకబ్జా దారులపై చట్ట పరమైన చర్యలు
- డి.సి.సి అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల లో ఆక్రమణ కు గురైన గుడిసెలు కూల్చి వేత సమస్యను పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టి కి తీసుకెళ్లినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగుమట్ల ఖమ్మం అర్బన్ మండలంలోని సర్వే నంబర్లు 147,148,149 లలో మొత్తం విస్తీర్ణం ఎకరాలు 62.07 గుంటలు .అందులో ఎకరాలు 31.07 గుంటలు భూదాన్ భూమిగా నమోదు చేయబడ్డాయనీ,ఈ భూమిని కల్వల రాజా రామారావు భూదాన్ ఉద్యమం క్రింద దానం చేయడం జరిగిందనీ,అప్పటి నుండి ఈ భూమి భూదాన్ యజ్ఞ బోర్డు ఆధీనంలో ఉన్నదనీ,కాలక్రమేణ భూమిపై ఆక్రమణలు జరిగి దాదాపు పది సంవత్సరాలక్రితం 450 మంది భూమిని ఆక్రమించారన్నారు. ఈ ఆక్రమణ దారులు తమకు భూదాన్ బోర్డు ద్వారా కేటాయింపులు జరిగాయని తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించగా,పోలీస్ వారి విచారణ ప్రకారం ఓ పి డి ఆర్ అనే సంస్థ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, వారిని ఉసిగొలిపి ఖరీదైన భూమిని ఆక్రమణ చేయించారని ఈ నేపద్యంలో 2019 లో తహసీల్దారు విచారణ జరిపి భూదాన్ బోర్డు జారీచేసిన ఉత్తర్వులు అన్నినకిలీవని సంబంధిత గిర్ధావర్ ని భూమిని స్వాధీన పరుచు కోవలసినదిగా ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఇదిలా ఉండగా పరమేశ్వరి దాఖలు చేయగా కోర్ట్ 10 మందికి స్టే ఇవ్వడం జరిగిందని,అట్టి ఉత్తర్వులపై కొందరు హైకోర్టులో దాఖలు చేయగా , హైకోర్టు తాత్కాలిక సస్పెన్షన్ ఇచ్చి ఈ భూమి వివాదం సి సి ఎల్ ఏ తేల్చాలని ఆదేశించింది కాగా హైకోర్టు ఆదేశానుసారం భూదాన్ యజ్ఞ బోర్డు ప్రభుత్వ రెవెన్యూ కార్యదర్శి సమగ్ర విచారణ జరిపి 810 మందికి కేటాయింపులు రికార్డులలో లేవని తేల్చి ఖాళీ చేయాలని ఆనాడే నోటీసులు జారీ చేశారని అన్నారు .2019 లో గత ప్రభుత్వ హయాంలో భూదాన్ భూమి ఆక్రమణదారులను ఖాళీ చేయించడానికి ప్రయత్నం జరిగినదని ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ అధికారులు కోర్ట్ ఉత్తర్వుల మేరకు ఇప్పుడు ఖాళీ చేయించారని అన్నారు.ఈ విషయాన్ని శిక్షణా తరగతులలో ఉన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకు రాగా వారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విషయం తెలపగా వారు కూడా వెనువెంటనే స్పందించి అక్కడ అర్హులైన పేదలకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారని అన్నారు.ఇకపోతే ఈ భూదాన్ భూముల వ్యవహారంపై ప్రతిపక్షాలు ఇదొక సాకుగా తీసుకొని ప్రభుత్వంపై బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారని అదే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి భట్టి విక్రమార్క మల్లు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి గానీ ఎటువంటి ప్రమేయం లేదని ప్రతిపక్షాలు విమర్శలు మానాలనిహితవు పలికారు. కొన్ని సంవత్సరాల తరబడి పేదల ముసుగులో కొందరు దళారీలు వ్యవస్థగా ఏర్పడి అక్కడ పెద్ద మాఫియా ముఠాగా ఏర్పడి అనేక మంది పేదల దగ్గర డబ్బులు వసూలు చేశారని కేసులు పెట్టగా పోలీస్ వారు అట్టి కేసుకు సంబంధించి ఇప్పటికీ కొంత మందిని అరెస్ట్ చేశారని,ఖమ్మంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాటుపడుతున్నారని అన్నారు.అదే విధంగా సమగ్రవిచారణ జరిపించి అర్హులైన పేదలకు న్యాయం చేకూరుస్తామని అన్నారు.

## స్వామివారి కల్యాణ బోచర్ ఆవిష్కరణ



**కారేపల్లి, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి సంత ప్రాంగణంలో గల వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవానికి సంబంధించినటువంటి బ్రోచర్ ను దేవాదాయ శాఖ సిబ్బంది, సింగరేణి గ్రామపంచాయతీ పాలకమండలి, మండల ప్రముఖులు, భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరణ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో కొండకింది వేణుగోపాలచార్యులు, సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ టోనీ, గ్రామపంచాయతీ పాలకవర్గం, కార్యదర్శి నెహ్రూ, దేవాలయ ఇన్స్పెక్టర్ ఆర్ సమత, జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్, పగడాల మంజుల, వ్యాపారవేత్తలు సురేందర్ మనీయర్, ఎర్ర నరసింహారావు, గుప్తా హార్డ్వేర్ నరసింహరావు, ఎర్ర సాయి ప్రవీణ్, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు... కాపాడిన 108 సిబ్బంది



**సత్తుపల్లి ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):** ఓ ద్విచక్ర వాహనదారుడు కి లారీ ఢీకొని తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని తాళ్లమడ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం, చీకటి ముత్తయ్య పెట్రోల్ బంకు లో ద్విచక్ర వాహనానికి పెట్రోల్ పోయించుకునేందుకు వెళుచుండగా, అశ్వారావుపేట నుండి సత్తుపల్లి వైపు వస్తున్న లారీ ఢీకొనడంతో వ్యక్తి కాలికి తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని, తీవ్ర రక్తస్రావము అవుతున్న క్రమంలో, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ, పైలట్ ఏకాంత ముందుగా రక్తస్రావాన్ని అరికట్టి ఆక్సిజన్ అందిస్తు,ఇంజక్షన్, వైద్యం అందిస్తూ ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడి,మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విధంగా సత్వర వైద్య సేవలు అందించిన వారిని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ నజరుద్దీన్ అభినందించారు.

## నేటి నుండి, కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలు ప్రారంభం

- పలు ముఖ్య విషయాలు తెలియజేసిన మీడియా కన్వీనర్ ఫాదర్ గోవా శౌరయ్య, సభ్యులుకె .ప్రసాద్, ఎం.ప్రసాద్.లు.ప్రత్యేక ప్రార్థనా కూటములు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** నేటి నుండి ఖమ్మం కరుణగిరిలో ఉదయం 9:00 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు క్రైస్తవ శక్తి కలిగిన ముఖ్య ప్రసంగీకులు రెవరెండ్ ఫాదర్. జై సన్, డివైన్ మెర్సీ, మంగళగిరి బృందం వారిచే స్వస్థత ప్రార్ధనలు నిర్వహించబడతాయని తెలిపినారు. ఒకటో తేదీ సాయంత్రం వరకు కొనసాగుతాయని తెలిపినారు.ఒకటవ తేదీ.ఆదివారం ఖమ్మం పాత బస్టాండ్ వద్ద ఉన్న జాన్ మజ్జుకొనిచర్చి వద్ద నుండి కరుణగిరికి ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ,ఈ ప్రదర్శన అనంతరము ఖమ్మం మాజీ బిషప్ శ్రీశ్రీ మైపన్ పాల్ చే ప్రత్యేక పూజా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలియజేసినారు.2.న హైదరాబాద్ అగ్ర పీఠాధిపతి పూల అంతోని రాకడ.హైదరాబాద్ అగ్ర పీఠాధిపతి, కా ర్డినల్ , సిబిసిఐ జాతీయ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన డాక్టర్ రెవరెండ్ పూల అంతోని చే ప్రత్యేక సమిష్టి పూజ ప్రార్థన ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు అన్ని ఖమ్మం పీఠాధిపతి బిషప్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.వీరీతోపాటు ఖమ్మం వికారి జనరల్ ఫాదర్. టి .శౌరి ,కరుణిగిరి డైరెక్టర్ ఫాదర్ జోర్నసు , ఫాదర్ ఐసక్, లు ఫాదర్లు, బ్రదర్ లు సిస్టర్లు విశ్వాసులు, సంఘ పెద్దలు వేలాదిగా పాల్గొంటారని తెలిపినారు.ఈ నాలుగు రోజులు కరణగిరిలో వెలిసిన కరుణగిరి నాధుడు ఏసుక్రీస్తు ప్రభు యొక్క అనంతమైన ప్రేమను ,కృపను ,దీవెనలను శాంతి సమాధానము పొందడానికి ప్రజలందరినీ ఆహ్వానిస్తున్నట్లు మేత్రాసనము తరుపున ఆహ్వానించినారు.ఈ సందర్భంగా 27, 28, 1 తేదీలలో సాయంత్రము బృంద డాన్స్ పోటీలు నిర్వహించనున్నట్లు ,ఒకటో తారీకు కోలాటం పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.28వ తేదీ, ఒకటో తేదీ లలో సాయంత్రం బుర్రకథలు ఏర్పాటు చేసినట్టు తెలిపినారు.కావున భక్తులు ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకొని ప్రభు ప్రేమలో, దీవెనలతో నింపబడాలని అందరినీ ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు.

# వైద్య రంగంలో కృత్రిమ మేధ పాత్ర పై యస్.బి.ఐ.టి. లో వర్క్ షాప్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** కృత్రిమ మేధ వైద్య రంగం పనితీరును పూర్తిగా మార్చివేసిందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురువారం కళాశాల ఆవరణలో నిర్వహించిన వర్క్ షాప్ ను ఉద్దేశించి ప్రసంగిస్తూ వైద్య పరీక్షలలో, ఇమేజ్ అనాలసిస్,రోబోటిక్ సర్జరీ, రోగ నిర్ధారణ పరీక్షలు వంటి ఆధునిక, సాంకేతిక సహాయాన్ని కృత్రిమ మేధ అందిస్తుందని తెలిపారు.వర్క్ షాప్ నకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రొ డా ప్రమోధ పాత్రో ను విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మేషీన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పై మక్కువతో పాటు వినియోగం పై అవగాహనా కలిగిస్తుం దని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. వివిధ ఎక్స్ రేలు, ఎం.ఆర్.ఐ., సి.టి. స్కాన్ మరియు ఫాధాలజీ రిపోర్టులను విశ్లేషించి కచ్చితమైన వైద్యాన్ని సూచించటంలో ఎ.ఐ.ఉపయోగపడుతుందని తెలిపారు.వ్యక్తి ఆరోగ్య పరీక్షలు, వ్యక్తిగత అలవాట్లను సేకరించి జన్యుపరంగా సంక్రమించే వ్యాధులను గుర్తించవచ్చని కళాశాల వైస్ ఛైర్మన్ కె.శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు.ముఖ్య అతిధి డా ప్రమోధపాత్రో మాట్లాడుతూ కొత్త ఔషధాల తయారీలలో గతంలో జరిగిన జాప్యాన్ని కృత్రిమ మేధ ద్వారా త్వరగా అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురాగలమని కోవిడ్ మహమ్మారిని ఉదహరిస్తూ తెలిపారు. రోబోటిక్ సర్జరీ ద్వారా రోగికి తక్కువ సమయంలో తక్కువ నష్టంతో త్వరగా కోలుకునే అవకాశాన్ని ఎ.ఐ. అందిస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా జి.రాజ్ కుమార్ ప్రసంగిస్తూ ఎ.ఐ. ప్రస్తుతం వ్యక్తి ధరించే వస్తువు రూపంలో మనిషిలో అంతర్భాగమైందని తెలిపారు.హార్ట్ రేట్, రక్తపోటు,ఆక్సిజన్ లెవల్స్ వంటి నిరంతర డేటాను సేకరించి విశ్లేషించడంలో ఎ.ఐ.పాత్ర అద్భుతమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, సి.యస్.ఈ. ఎ.ఐ. అండ్ ఎమ్.ఎల్ విభాగపు అధిపతి డా కె. స్ఫూర్తి, వర్క్ షాప్ కోఆర్డినేటర్ ఎ. మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## లోకారంలో ఇందిరమ్మ గృహ ప్రవేశ వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి





**కల్లూరు ఫిబ్రవరి 26: ప్రజా జ్యోతి:** కల్లూరు మున్సిపాలిటీ కేంద్రంలోని పడమరలోకారం 9 వ వార్డు ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు కోలా రామారావు, ఉషారాణి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. అనంతరం గ్రామంలో కుటుంబాలను పరామర్శించారు. కడారి వెంకటేశ్వరరావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైరా వారి కుమారుడు వరుడు చి " శివరామకృష్ణ వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ, డి. చంద్రశేఖర్, ప్రభుత్వ అధికారులు, కల్లూరు మున్సిపల్ ఛైర్మన్ మోహన్ నాయక్,వైస్ ఛైర్మన్ కోటేశ్వరి , కల్లూరు ఏఎంసి ఛైర్మన్ నీరజ చౌదరి,సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, కళ్యాణపు వెంకటేశ్వర రావు యార్క్ రెడ్డి వెంకట్ రెడ్డి, హరిబాబు, పోట్రు అర్జున్ రావు, దామల రాజు మండల అధ్యక్షులు షేక్ ఉస్మాన్, మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, మున్సిపల్ కౌన్సిలర్స్, సత్తుపల్లి మండలం, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## నేడు కొత్తూరు ఎమ్మెల్యే ప్రోగ్రాం జయప్రదం చేయండి....పాలకవర్గం





**సత్తుపల్లి ఫిబ్రవరి26(ప్రజా జ్యోతి ):** నేడు కొత్తూరు గ్రామ పంచాయతీ లో పలు అభివృద్ధి,కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొత్తూరు పాలకవర్గం సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి కోరినారు. శుక్రవారం ఉద యం 09:00 గంటలకు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు, సీసీ కెమెరాల ప్రారంభోత్సవాలు, సిసి రోడ్ శంకుస్థాపన, మంజూరు చేసిన ఇందిరమ్మండ్లకు నామకరణం చేయుటకు వస్తున్నారు కాబట్టి, గ్రామపంచాయతీలోని ప్రతి ఒక్కరు హాజరై ఎమ్మెల్యే ప్రోగ్రాం విజయవంత చేయాలని తెలియజేశారు.

## రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొన్న మట్టా





**సత్తుపల్లి ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని తాళ్లమడ గ్రామంలో గల రామాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట గురువారం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైన వారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి,ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముల వారి ఆశీస్సులు గ్రామం మొత్తం,అందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు,నాయకులు,కమిటీ సభ్యులు ఉన్నారు.

## దేశ ప్రయోజనాలు కాపాడటంలో విఫలమైన ప్రధానమంత్రి మోడీ రాజీనామా చేయాలి

- ఢిల్లీ లో 3వ రోజు నిరసన కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెడ్ల సాయికుమార్






**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** ప్రపంచ దేశాలలో భారత దేశ ప్రయోజనాలు కాపాడటంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా విఫలమయ్యారని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ అన్నారు.చైనా మార్కెట్లో కేవలం మూడు లక్షల రూపాయలకు దొరికే ఒక రోబోని తీసుకువచ్చి 350 కోట్లు ఖర్చుపెట్టి భారతదేశంలో తయారు చేసినట్టు ప్రపంచ దేశాల ప్రతినిధుల ముందు ప్రదర్శించి భారత దేశ పరువును తీశారని సాయి అన్నారు. భారత దేశ రాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న ఏఐ సమ్మిట్ లో ఈ విధంగా ప్రదర్శించి భారతదేశం పరువును తీసినందుకు గాను నిరసన తెలియజేసిన అఖిల భారత యువజన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడమే కాకుండా, అకారణంగా అఖిల భారత యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ ను ఎటువంటి కారణం లేకుండా అరెస్టు చేసి విడుదల చేయకపోవడం మోడీ అరాచక పాలనకు పరాకాష్ట అని సాయి వెల్లడించారు అలాగే అఖిల భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ ను అరెస్టు చేసిన వెంటనే తెలంగాణ యువజన కాంగ్రెస్ బృందంతో కలిసి ఢిల్లీ లో గత మూడు రోజుల నుండి జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిరసనలు తెలియజేస్తున్నట్టు సాయి వెల్లడించారు. రాబోయే 24 గంటల్లో ఉదయభాను చిబ్ ను విడుదల చేయకపోతే తీవ్రమైన ఆందోళనకు దిగబోతున్నట్టు సాయి వెల్లడించారు. ఢిల్లీలో జరుగుతున్న నిరసనల్లో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్ తో పాటు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రతినిధి బృందం కూడా ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని, నర్సరీ ను పరిశీలించిన ఇల్లూరు సర్పంచ్ ఆదిలక్ష్మి



**మధిర ప్రజా జ్యోతి:** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు, గ్రామ సర్పంచ్ శ్రీమతి చేకూరి ఆదిలక్ష్మి గారు ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఆమె అక్కడ పిల్లలకు అందిస్తున్న ఆహార నాణ్యత ను మరియు మరుగుదొడ్ల నిర్వహణను పారిశుధ్యాన్ని తనిఖీ చేశారు.పిల్లలకు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం మరియు బాలామృతం పంపిణీ సక్రమంగా జరుగుతుందో లేదో రిజిస్టర్లను తనిఖీ చేశారు.ప్రభుత్వం అందించే ప్రయోజనాలు లబ్ధిదారులందరికీ అందేలా చూడాలని అంగన్వాడీ టీచర్లకు మరియు ఆయాలకు సూచించారు.అనంతరం గ్రామంలోని నర్సరీని సందర్శించి, హరిత హారం కోసం సిద్ధం చేస్తున్న మొక్కల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోయాలని మరియు వాటి సంరక్షణ బాధ్యతను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.